
కేటీఆర్‌తో ముచ్చటిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి


పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్


వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న మాజీ ఎంపీ బడుగుల


ర్యాలీలో కేటీఆర్‌కు షేక్ హ్యాండ్ ఇస్తున్న ప్రజలు. చిత్రంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి


కేటీఆర్‌కు బొట్టు పెడుతున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత


సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## కేటీఆర్‌కు అడుగడుగునా ఘన స్వాగతం

బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సభ విజయవంతం కోసం గురువారం సూర్యాపేటలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ప్రజలు, పార్టీ శ్రేణులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. కేటీఆర్‌ను చూసేందుకు విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఆసక్తి చూపారు. తొలుత కేటీఆర్‌కు భారీ బైక్ ర్యాలీతో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు.


సెల్‌లో కేటీఆర్ ఫొటోలు తీస్తున్న యువతులు

## సీఎం సభా స్థలిని పరిశీలించిన మంత్రి ఉత్తమ్

మఠంపల్లి, మార్చి 20: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 30న మండలంలోని మట్టపల్లికి రానున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్నబియ్యం ఉచితంగా అందించే పథకాన్ని మట్టపల్లి నుంచి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు సభా స్థలిని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మల్టీజోన్ 2 ఐజీ సత్యనారాయణ, ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

సూర్యాపేట రూరల్, మార్చి 20: మండలంలోని కేసారం గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం పరిశీలించారు. ఇండ్ల అసంపూర్తి పనులను 20 రోజుల్లోగా పూర్తి చేసి ఏప్రిల్ రెండోవారంలో గృహ ప్రవేశాలు జరిగేలా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్ పాల్గొన్నారు.

## 'అంగన్‌వాడీ టీచర్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు'

నూతనకల్, మార్చి 20: అంగన్‌వాడీ టీచర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీడీ నర్సింహ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంతో పాటు రామలింగాపురంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, టీచర్లు సమయ పాలన పాటించాలని ఆదేశించారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

సూర్యాపేట టౌన్, మార్చి 20: జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర థియేటర్ సమీపంలో ఉన్న పాత నవత ట్రాన్స్‌పోర్ట్ స్థలంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం చైర్మన్, గండూరి ట్రస్ట్ నిర్వాహకుడు గండూరి కృపాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎముకలు, సాధారణ వ్యాధులు, బీపీ, షుగర్, ఈసీజీ, ఛాతి, గ్యాస్ట్రో, లివర్, నరాలు, కిడ్నీ, పిల్లలు, స్త్రీల సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా చెవి, ముక్కు, గొంతు, కంటి, దంత సమస్యలను చూడడం జరుగుతుందన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

కోదాడ రూరల్, మార్చి 20: పట్టణంలోని నయా నగర్‌లో నివాసం ఉంటున్న పులిగండ్ల ఉపేందర్ గురువారం తన భార్యతో కలిసి ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని రూ.1,59,500 నగదు దొంగిలించారు. దంపతులిద్దరూ సాయంత్రం తిరిగి వచ్చి చూసేసరికి డబ్బులు కనిపించకపోవడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్‌కే.సైదులు తెలిపారు.

## ఉద్యోగం పేరుతో మోసం

కోదాడ రూరల్, మార్చి 20: పట్టణంలోని భవానీ నగర్‌కు చెందిన పెరిక మణిమహర్షి అనే యువకుడికి కోమరబండకు చెందిన దాసరి జయసూర్య అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి విడుతల వారీగా రూ.14.50 లక్షలు తీసుకున్నాడు. ఉద్యోగం గురించి ఎప్పుడు అడిగినా అదిగో ఇదిగో అంటూ దాటవేస్తుండడంతో మోసపోయినట్లు గ్రహించిన మణిమహర్షి గురువారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పట్టణ సీఐ శివశంకర్ తెలిపారు.

## బేతవోలులో కార్డన్ సెర్చ్

చిలుకూరు: మండలంలోని బేతవోలు గ్రామంలో కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని 300 ఇండ్లలో తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 44 మోటారు సైకిళ్లు, రెండు ఆటోలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

సూర్యాపేట అర్బన్, మార్చి 20: ఇంటర్ వార్షిక పరీక్షలు గురువారంతో ముగిశాయి . దీంతో విద్యార్థులు ఇంటి బాట పట్టారు. కాగా, చివరి రోజు జరిగిన సెకండియర్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన 11 మంది విద్యార్థులను అధికారులు డిబార్ చేశారు.




## వ్యక్తి ఆత్మహత్య

హుజూర్‌నగర్, మార్చి 20: ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన హుజూర్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్‌కు చెందిన నిమిషకవి సుబ్బారావు (45) బుధవారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టం రావడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు సుబ్బారావు భార్య ఉమా మహేశ్వరి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**పేరు మార్పు**

నేను అనగా నవీన్ కుమార్ రెడ్డి పైళ్ళ, S/o. పైళ్ళ రాంరెడ్డి, వయస్సు:37 సంవత్సరాలు, R/o.H.No.3-28, గ్రా.సుంకిశాల, మం॥వలిగొండ, జిల్లా॥ యాదాద్రి భువనగిరి వాసిని నేను నా యొక్క పేరును పైళ్ళ నవీన్ రెడ్డి గా మార్చుకోవడమైనది గమనించగలరు.

**WANTED**

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-AII

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638 |


# రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి తరలిన నాయకులు


తిరుమలగిరి నుంచి సమావేశానికి వెళ్తున బీఆర్ఎస్ నాయకులు


హుజూర్‌నగర్ నుంచి వెళ్తున్న నాయకులు

నేరేడుచర్ల, మార్చి 20: ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో వరంగల్‌లో తలపెట్టిన రజతోత్సవ సభ విజయవంతానికి ఆ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూర్యాపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నేరేడుచర్ల నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మున్సిపల్ మాజీ చైర్మన్ చందమళ్ల జయబాబు, పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పుసుపులేటి నర్సింహారావు, మాజీ మండలాధ్యక్షుడు పంగ శ్రీను, సోషల్ మీడియా ఇన్‌చార్జి లంకెపల్లి నాగార్జున, మాజీ కౌన్సిలర్ తాళ్లూరి సాయి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు సుదర్శన్, శ్రీనివాస్, హుస్సేన్, వెంకన్న, రామస్వామి, శ్రీనునాయక్, వినాయకరావు, సైదిరెడ్డి, రవీందర్, బాలు, భరత్ వెళ్లారు.

మేళ్లచెర్వు: మండలం నుంచి నాయకులు బోగాల బాలవెంకటరెడ్డి, పందిళ్లపల్లి శంకర్ రెడ్డి, ఇమ్రాన్, శంభిరెడ్డి తదితరులు వెళ్లారు.

పాలకవీడు: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, నాయకులు, యరెడ్ల సత్యనారాయరెడ్డి, కాటా కోటిరెడ్డి, అశోక్‌నాయక్, పెరుమాళ్ల సతీశ్, సైదయ్య, లక్ష్మీనారాయణ, రాజశేఖర్, లక్ష్మారెడ్డి, సైదులు, బాబు, రాజు, రమేశ్, వెంకటనాయుడు, రామారావు, జానిరెడ్డి, కొండలు హాజరయ్యారు.

చింతలపాలెం: సూర్యాపేటలో నిర్వహించిన సమావేశానికకి తరలి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, నాయకులు వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, మైబల్లీ, శివారెడ్డి, హనుమంతరావు తదితరులు ఉన్నారు.

కోదాడ రూరల్: మండలం నుంచి మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, నాయకులు శెట్టి సురేశ్‌నాయుడు, పొట్ట కిరణ్, దొంగల లక్ష్మీనారాయణ, గడిపూడి శ్రీకాంత్, దొంతగాని అప్పారావు, ముత్తవరపు రమేశ్, మీసాల శోభారాణి, జిల్లా బోసుబాబు, యరగాని శ్రీను, ఎస్‌కే.నబీ సమావేశంలో పాల్గొన్నారు.

చివ్వెంల: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బైక్ ర్యాలీతో వెళ్లారు.

తిరుమలగిరి: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

తుంగతుర్తి: సూర్యాపేటలో నిర్వహించిన కేటీఆర్ సభకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, యాదగిరి, సాయిలు, రమేశ్, శ్రీను, వెంకన్న, సాయికిరణ్, వెంకటేశ్, నాగమల్లు, ఫజిలుద్దీన్, మల్లేశ్, వీరోజి వెళ్లారు.

అర్వపల్లి: మండలం నుంచి నాయకులు బైక్ ర్యాలీతో కేటీఆర్ సభకు తరలి వెళ్లారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, నాయకులు మొరిశెట్టి ఉపేందర్, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్, పెద్దులు, రాజలింగం, నరేశ్, ప్రభు, వెంకన్న, విజయ్, సైదులు తదితరులు సభలో పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూడి నరసింహారావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తంగెళ్ల మధుసూదన్‌రెడ్డి,నాయకులు బత్తుల ప్రసాద్, మిర్యాల వెంకటరెడ్డి, బెల్లంకొండ యాదగిరిగౌడ్ తదితరులు బైక్‌లపై ర్యాలీగా సభకు తరలారు.

సూర్యాపేట టౌన్: పట్టణంలోని 45వ వార్డులో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పెద్దింటి కృష్ణారెడ్డి, ముత్యాల అనిల్, కుక్కడపు భిక్షం, సందీప్, వేణు, కార్తీక్, పందిరి జానయ్య, చిలువేరు సంతోశ్, కొలిశెట్టి సుమన్, బి.వి.రెడ్డి, పవన్, లింగరాజు, రమేశ్, రవ్వ రాంబాబు, బురెడ్డి కృష్ణారెడ్డి, అఫ్జల్ తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్: మండలంలోని అనంతారం క్రాస్‌రోడ్ నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగంధర్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం ఆధ్వర్యంలో సూర్యాపేటకు భారీగా తరలి వెళ్లారు. వారిలో సింగిల్ విండో చైర్మన్లు వెన్న సీతరాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, తూముల ఇంద్రసేనారావు, నాయకులు పరెడ్డి సీతారాంరెడ్డి, షేక్ షరీఫ్, మీసాల లింగయ్య, బిట్టు నాగేశ్వర్‌రావు, దనియాకుల సత్యనారాయణ, కొండేటి సుధాకర్, మీసాల దేవయ్య, దంతాల వెంకటేశ్వర్లు, ఒగ్గు గోపి, యగ్గడి మురళి, నాగునాయక్, కీర్తి వెంకట్రావ్, యలమంచయ్య, కట్ల నాగార్జున, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి: మండలం నుంచి సభకు వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, కీత జ్యోతిరామారావు, రాం సైదులు ఉన్నారు.

మద్దిరాల: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా సభకు తరలి వెళ్లారు. మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, బీఎస్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

నూతనకల్: మండలం నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, మండల కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, నాయకులు గాజుల తిరుమలరావు, బత్తుల విద్యాసాగర్, మహేశ్వరం మల్లికార్జున్, బత్తుల విజయ్, ఉప్పుల వీరుయాదవ్, మొగుళ్ల వెంకన్న, రవి, మహేశ్, గణేశ్, తోల్య, లింగయ్య తదితరులు సభకు వెళ్లారు.

హుజూర్‌నగర్ రూరల్/హుజూర్‌నగర్: బీఆర్ఎస్ మండల నాయకుడు కొప్పుల సైదిరెడ్డి, నాయకులు పల్లె నాగిరెడ్డి, గుజ్జుల సుజాతఅంజిరెడ్డి, తోట భిక్షం, రెక్కల శంభిరెడ్డి, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నందిరెడ్డి, సైదిరెడ్డి తదితరులు సభలో పాల్గొన్నారు.

నాగారం: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ గుండగాని అంబయ్య, నాయకులు చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్, దోమల బాలమల్లు, కూరం వెంకన్న, ఈరేటి అంజి, చిరంజీవి, కె.సుధాకర్, పి. యాదగిరి, డి.మురళి, బి.నరేశ్, ఎ.భాను, ఎన్. గణేశ్ పాల్గొన్నారు.


నూతనకల్ నుంచి..


మేళ్లచెర్వు నుంచి..


నాగారం నుంచి..


చివ్వెంల: బైక్ ర్యాలీగా బయల్దేరిన బీఆర్ఎస్ నాయకులు


అర్వపల్లి నుంచి బైక్ ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


తుంగతుర్తి మండలం నుంచి..


ఆత్మకూర్.ఎస్: సమావేశానికి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


పెన్‌పహాడ్ మండలం నుంచి తరలి వెళ్తున్న నాయకులు


సూర్యాపేట టౌన్: 45వ వార్డులో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న గండూరి కృపాకర్


కోదాడ రూరల్: సమావేశానికి బయల్దేరిన మండల నాయకులు


చింతలపాలెం నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


నేరేడుచర్ల నుంచి సమావేశానికి బయల్దేరుతున్న బీఆర్ఎస్ నాయకులు


సూర్యాపేటలో నిర్వహించిన సమావేశంలో పాలకవీడు మండల బీఆర్ఎస్ నాయకులు


గరిడేపల్లి నుంచి..

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

సూర్యాపేట అర్బన్, మార్చి 20: పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సంవత్సరం పరీక్ష రాసే విద్యార్థులకు జవాబు పత్రాలను బుక్‌లెట్ రూపంలో అందించనున్నారు. విద్యార్థులకు భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలకు 12 పేజీల బుక్‌లెట్, ఇతర పరీక్షలకు 24 పేజీల బుక్‌లెట్ అందించనున్నారు. పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహించే సీఎస్, డీఓలతో పాటు సెంటర్‌ను విజిట్ చేసే ఏ అధికారి అయినా, ఫ్లయింగ్ స్క్వాడ్స్ కూడా సెల్‌ఫోన్ వెంట తీసుకొని వెళ్లే అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.


కోదాడ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో నంబర్లు వేస్తున్న అధికారులు

### జిల్లాలో 67 పరీక్ష కేంద్రాలు..

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షల కోసం 67 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు 11,912 మంది విద్యార్థులు హాజరు కానున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు

మోతె, మార్చి 20: ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిని విడుదల చేయకపోవడంతో ఎస్సారెస్పీ కాల్వల పరిధిలో వేలాది ఎకరాల్లో వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయని అన్నారు. ఎండిన పంటలకు ఎకరానికి రూ.30 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మోతెను కరువు మండలంగా ప్రకటించాలని అన్నారు. మండలంలో పలు గ్రామాల మధ్య డబుల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు కంపాటి శ్రీను, కక్కిరేణి సత్యనారాయణ, బానోతు లచ్చిరాం నాయక్, దోసపాటి శ్రీనివాస్, బూడిద లింగయ్య, స్వరాజ్యం, పి.అశోక్, నాయకులు పాల్గొన్నారు.